నలువైపుల ఉన్న సర్వశ్రేష్ఠ భాగ్యవాన్ ఆత్మలకు, జన్మతోనే లభించే పరమాత్మ జన్మ యొక్క అధికారి ఆత్మలందరికీ, తండ్రి ద్వారా శ్రేష్ఠవారసత్వం మరియు పరమాత్మ పాలన తీసుకునేవారందరికీ, సత్యశిక్షకుని ద్వారా శ్రేష్ఠచదువు యొక్క శ్రేష్ఠపదవి మరియు శ్రేష్ఠ సంపాదన చేసుకునేవారికి, సద్గురువు ద్వారా మహామంత్రం మరియు సర్వవరదానాలను పొందేవారికి, ఈవిధంగా ప్రతి అడుగులో కోట్లు జమ చేసుకునే అతిశ్రేష్ఠ, పదమాపద శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## నెంబర్‌వన్ అయ్యేటందుకు జ్ఞాన - యోగాలను స్వరూపంలోకి తీసుకురండి .... 13-10-92

స్వయం ప్రకాశస్వరూపమై అనేకుల అంధకారాన్ని తొలగించే చైతన్య దీపాలతో సత్యశిక్షకుడైన బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

ఈరోజు సత్యశిక్షకుడైన బాప్‌దాదా తన యొక్క శ్రేష్ఠశిక్షణలను ధారణ చేసే ఈశ్వరీయ విద్యార్థులను చూస్తున్నారు - ప్రతి ఒక్క ఈశ్వరీయ విద్యార్థి ఈ ఈశ్వరీయ శిక్షణలను ఎంత వరకు ధారణ చేసారు?అని. చదివించేవారు ఒకరే, చదువు కూడా ఒకటే కానీ చదువుకునేవారు మాత్రం చదువులో నెంబర్‌వారీగా ఉన్నారు. ప్రతి రోజు పాఠాన్ని మురళి ద్వారా ప్రతి స్థానంలో ఒకటే వింటున్నారు అంటే ఒకే పాఠం చదువుకుంటున్నారు. మురళి అంటే పాఠం, ప్రతి స్థానంలో ఒకటే ఉంటుంది. తేది తేడా ఉండవచ్చు కానీ మురళి అదే ఉంటుంది కదా! అయినప్పటికీ నెంబర్‌వారీగా ఎందుకు అవుతున్నారు? నెంబరు ఎందుకు తయారవుతుంది? ఎందుకంటే ఈ ఈశ్వరీయ చదువు చదువుకునే విధి - కేవలం వినటం కాదు, ప్రతి మహావాక్యాన్ని స్వరూపంలోకి తీసుకురావాలి. కనుక వినటం అయితే అందరు ఒకేవిధంగా వింటున్నారు కానీ స్వరూపంగా అవ్వటంలో నెంబర్‌వారీగా అయిపోతున్నారు. లక్ష్యం అందరికీ ఒకటే - నేను నెంబర్‌వన్ అవ్వాలి అని. ఇదే లక్ష్యం కదా! లక్ష్యం నెంబర్‌వన్ అవ్వాలి అని కానీ ఫలితంలో నెంబర్‌వారీ అయిపోతున్నారు. ఎందుకంటే లక్ష్యాన్ని లక్షణాలలోకి తీసుకురావటంలో లక్ష్యం మరియు లక్షణాలలో తేడా వచ్చేస్తుంది.

ఈ చదువులో సబ్జక్టులు కూడా ఎక్కువ లేవు. నాలుగు సబ్జక్టులను ధారణ చేయటంలో కష్టం ఏమిటి? నాలుగు సబ్జక్టులకు ఒకదానితో ఒకటి సంబంధం ఉంది. జ్ఞానం అనే ఒక సబ్జక్టుని సంపూర్ణ విధిపూర్వకంగా ధారణ చేస్తే అంటే జ్ఞానం యొక్క ఒక్కొక్క మాటని స్వరూపంలోకి తీసుకురండి, జ్ఞానం ముఖ్యంగా రెండు మాటలలో ఉంటుంది. దీనినే రచయిత మరియు రచన లేదా తండ్రి మరియు వారసత్వం అని అంటారు. రచయిత బాబా గురించి తెలిసింది అంటే పరమాత్మ పరిచయం, పరమాత్మునితో సంబంధం స్పష్టం అయ్యాయి. అలాగే రచన అంటే 1. నేను శ్రేష్ఠాత్మను మరియు 2. ఆత్మనైన నాకు ఈ ప్రపంచము అంటే పూర్తి డ్రామాతో

Created by Universal Document Converter

కల్పమంతటిలో ఏయే పాత్రలు ఉన్నాయి అనే జ్ఞానం అంతా అందరికీ ఉంది కదా! కానీ శ్రేష్ఠాత్మ స్వరూపంగా అయ్యి ప్రతి సమయం శ్రేష్ఠపాత్రను అభినయించాలి - దీనిలో అప్పుడప్పుడు స్మృతి ఉంటుంది, అప్పుడప్పుడు మర్చిపోతున్నారు. ఈ రెండు మాటలు జ్ఞానానికి ఆధారం అదేవిధంగా యోగం కూడా ఈ రెండు మాటల ఆధారంగానే ఉంది కదా! జ్ఞానంతో యోగానికి స్వతహాగా సంబంధం ఉంది. జ్ఞాని ఆత్మ అయిన వారు యోగి ఆత్మలుగా కూడా తప్పక ఉంటారు. అంటే జ్ఞానం మరియు యోగానికి సంబంధం ఉంది కదా! మరియు ఎవరైతే జ్ఞాని - యోగిగా ఉంటారో వారి ధారణ శ్రేష్ఠంగా ఉంటుందా లేదా బలహీనంగా ఉంటుందా? స్వతహాగా మరియు సహజంగా శ్రేష్ఠత ఉంటుంది కదా! లేక ధారణలో కష్టం ఉంటుందా? ఎవరైతే జ్ఞాని ఆత్మగా, యోగి ఆత్మగా ఉంటారో వారు ధారణలో బలహీనం అవ్వగలరా? అవ్వరు. ఒకవేళ అవుతున్నారు అంటే జ్ఞాన, యోగాలు లేవా? వారు జ్ఞానియే కానీ జ్ఞాని ఆత్మ యొక్క స్థితి లేదు. యోగం జోడించేవారే కానీ యోగీజీవితం కలిగినవారు కాదు. జీవితం సదా మరియు స్వతహాగా ఉంటుంది. యోగి జీవితం అంటే స్వతహాగా యోగి సంస్కారం ఉంటుంది.

63 జన్మల విస్మృతి సంస్కారం, బలహీన సంస్కారం బ్రాహ్మణ జీవితంలో అక్కడక్కడ ముఖ్య సంస్కారమై పురుషార్థంలో విఘ్నం వేస్తుంది. ఇది పరివర్తన చేసుకోండి అని ఇతరులు ఎంత ధ్యాస ఇప్పిస్తున్నా లేదా దీనిని పరివర్తన చేసుకోవాలి అని స్వయం అనుకున్నా కానీ, తెలిసినప్పటికీ, కావాలనుకున్నప్పటికీ కూడా మరలా ఏమంటున్నారు? కావాలనుకోవటంలేదు కానీ నా సంస్కారమే ఇది, నా స్వభావమే ఇది అంటున్నారు. అంటే సంస్కారం స్వతహాగా అయిపోయింది కదా! ఎవరి మాటలో అయినా లేదా వ్యవహారంలో అయినా జ్ఞానసంపన్న వ్యవహారం లేదా యోగీ జీవితానుసారంగా వ్యవహారం లేదా మాట లేకపోతే వారు ఏమంటారు? స్వతహాగా నా మాటే అంత, మాట్లాడే మాట అలా ఉంటుంది అంటారు. లేదా నా నడవడిక, వ్యవహారం అఫీషియల్‌గా లేదా గంభీరంగా ఉంటుంది అంటారు. చాలా బాగా చెప్తారు - అవేశం కాదు ఇది, అఫీషియల్‌గా మాట్లాడాను అని. కనుక అనుకునప్పటికీ, అర్థం చేసుకున్నప్పటికీ సంస్కారం అనేది స్వతహాగా పని చేసేస్తూ ఉంటుంది, దీని కొరకు శ్రమించనవసరం లేదు. ఇలా ఎవరైతే జ్ఞాని జీవితం లేదా యోగి జీవితంలో ఉంటారో వారి ప్రతి కర్మ స్వతహాగానే జ్ఞానయోగ సంపన్నంగా ఉంటుంది అంటే జ్ఞానం మరియు యోగమే వారి సంస్కారంగా అయిపోతాయి మరియు సంస్కారం అయిపోయిన కారణంగా శ్రేష్ఠకర్మ, యుక్తియుక్తకర్మ స్వతహాగా జరుగుతూ ఉంటాయి. కనుక అర్థమైందా, సంస్కారం అనేది స్వతహాగా తయారు చేస్తూ ఉంటుంది. కనుక జ్ఞానం మరియు యోగం ముఖ్య సంస్కారంగా అయిపోవాలి - వీరినే జ్ఞాని జీవితం, యోగి జీవితం కలిగినవారు అంటారు.

అందరూ జ్ఞానులే, యోగులే కానీ తేడా ఏమిటి? ఒకరు - జ్ఞానం వినేవారు మరియు వినిపించేవారు, శక్తిననుసరించి జీవింలోకి తీసుకువచ్చేవారు. రెండవవారు - జ్ఞానం మరియు యోగాన్ని ప్రతి సమయం తమ జీవిత సంస్కారంగా చేసుకునేవారు. అందరూ విద్యార్థులే కానీ ఈ తేడా కారణంగానే నెంబర్‌వారీ అయిపోతున్నారు. ఎవరి సంస్కారమైతే జ్ఞాని, యోగిగా అయిపోతుందో వారి ధారణ కూడా స్వతహాగా ఉంటుంది, స్వతహాగా స్వబావ, సంస్కారమే ధారణాస్వరూపంగా ఉంటుంది. ఈ గుణాన్ని ధారణ చేయాలి, ఆ గుణాన్ని ధారణ చేయాలి అని

Created by Universal Document Converter

మాటిమాటికి పురుషార్థం చేయవలసిన అవసరం ఉండదు. కానీ మొట్టమొదటి పునాది సమయంలోనే జ్ఞానం, యోగం మరియు ధారణాస్వరూపంగా తమ జీవితాన్ని తయారు చేసుకున్నారు. అందువలన అటువంటి ఆత్మకు ఈ మూడు సబ్జక్టులు స్వతహాగా మరియు స్వాభావిక అనుభూతులు అయిపోతాయి. అందువలన అటువంటి ఆత్మలను సహజయోగి, సహజజ్ఞాని, సహజధారణామూర్తి అని అంటారు. మూడు సబ్జక్టులకి సంబంధం ఉంది. ఎవరి దగ్గరైతే ఇన్ని అనుభూతుల ఖజానా సంపన్నంగా ఉంటుందో, అటువంటి సంపన్న మూర్తులు స్వతహాగానే మాస్టర్‌దాతగా అవుతారు. దాత అంటే సేవాధారి. దాతలు ఇవ్వకుండా ఉండలేరు. దాతస్థితి యొక్క సంస్కారం ద్వారా స్వతహాగానే సేవాసబ్జక్టు ప్రత్యక్షంలోకి స్వతహాగా వస్తుంది. కనుక నాల్గింటికి సంబంధం ఉంది కదా! కొంతమంది అంటారు - నాలో జ్ఞానం బాగా ఉంది కానీ ధారణలో లోపం ఉంది అని. అటువంటి వారిని జ్ఞాని అని అంటారా? జ్ఞానమైతే ఇతరులకు కూడా ఇస్తున్నారు కదా! ఉంది కనుకే ఇస్తున్నారు.

1. అర్థంచేసుకోవటం, 2. స్వరూపంలోకి తీసుకురావటం. అర్థం చేసుకోవటంలో అందరూ తెలివైనవారే మరియు అర్థం చేయించటంలో కూడా అందరూ తెలివైనవారే కానీ నెంబర్‌వన్ అవ్వాలంటే జ్ఞాన, యోగాలను స్వరూపంలోకి తీసుకురండి. అప్పుడు నెంబర్‌వారీగా అవ్వరు, నెంబర్‌వన్‌గా అవుతారు. చెప్పాను కదా- ఈరోజు సత్యశిక్షకుడు నలువైపుల ఉన్న తన ఈశ్వరీయవిద్యార్థులను చూస్తున్నారు. ఏమి చూసారు? అందరు నెంబర్‌వన్‌గా కనిపించారా లేదా నెంబర్‌వారీగా కనిపించారా? ఫలితం ఎలా ఉండి ఉంటుంది? లేదా నెంబర్‌వన్ అయితే ఒక్కరే అవుతారు కదా కనుక మేము నెంబర్‌వారీలోకే వస్తాము అనుకుంటున్నారా? మొదటి తరగతిలోకి అయితే రావచ్చుకదా! దానిలో ఒకరే ఉండరు. కనుక పరిశీలన చేసుకోండి - ఒకవేళ ఏ విషయంలోనైనా స్థితి అలజడి అవుతుంది అంటే మాటిమాటికి పురుషార్థంలో శ్రమ చేయవలసి వస్తుందంటే దీని ద్వారా ఏమి రుజువు అవుతుందంటే - జ్ఞానం అనే ముఖ్యసబ్జక్టు యొక్క రెండు మాటలైన రచయిత మరియు రచన యొక్క చదువుని స్వరూపంలోకి తీసుకురాలేదు. అని. ముఖ్య పంస్కారం లేదా ముఖ్య స్వభావంగా, సహజ స్వభావ రూపంలో జీవితంలోకి తీసుకురాలేదు.

బ్రాహ్మణజీవితం యొక్క స్వతహా స్వభావ, సంస్కారమే - యోగిజీవితం, జ్ఞానిజీవితం. జీవితం అంటే నిరంతరం మరియు సదా ఉంటుంది. జీవితం అంటే 8 లేదా 4 గంటలు ఉండదు. ఈరోజు 10 గంటలు యోగం చేసాము, 12 గంటలు యోగం చేసాము, 2గంటలు యోగం చేసాము అంటే యోగం జోడించే యోగులే కానీ యోగిజీవితం కలిగిన యోగులు కాదు. విశేషంగా సంఘటిత రూపంలో యోగంలో ఎందుకు కూర్చుంటారంటే - సర్వుల యోగశక్తి ద్వారా, వాయుమండలం ద్వారా బలహీనపురుషార్థులను మరియు విశ్వంలోని సర్వాత్మలను యోగశక్తి ద్వారా పరివర్తన చేయాలి అని. అందువలన ఇది కూడా అవసరం. అంతే కానీ తెగిపోయిన మీ యోగాన్ని జోడించుకోవడానికి కాదు. యోగభట్టీలో సంఘటిత శక్తి కూడా సేవ కోసమే కానీ మన సంబంధాన్ని తిరిగి జోడించుకోవడానికి కాదు. ఒకవేళ మీరు బలహీనంగా ఉంటే దీని కోసమే కూర్చుంటారు, కానీ యోగి ఆత్మ అయితే మాస్టర్ సర్వశక్తివాన్, మాస్టర్ విశ్వకళ్యాణకారియై సర్వులకు సహయోగాన్నిచ్చే సేవ చేస్తారు. కనుక చదువు అంటే స్వరూపంగా అవ్వటం. మొదటిది.

Created by Universal Document Converter

ఈరోజు దీపావళి జరుపుకోవడానికి వచ్చారు. జరుపుకోవటం అంటే అర్థం ఏమిటి? దీపావళికి ఏం చేస్తారు? దీపాలు వెలిగిస్తారు. ఈరోజుల్లో అయితే లైట్స్ వెలిగిస్తున్నారు. లైట్ దగ్గరికి ఏమి వస్తాయి? పురుగులు వస్తాయి. దీపపు పురుగుల విశేషత ఏమిటి? బలి అవ్వటం. కనుక దీపావళి జరుపుకోవటం అంటే అర్థం ఏమయ్యింది? బలి అయిపోయారా లేదా ఈరోజు అవ్వాలా? అయిపోయారా లేదా అవ్వాలా? (అయిపోయాము) అయితే దీపావళి జరుపేసుకున్నారు మరలా ఎందుకు జరుపుకుంటున్నారు? బలి అయిపోయినప్పుడు దీపావళి జరుపుకున్నట్లే. లేదా మధ్యమధ్యలో చక్రం తిరుగుతున్నారా? బలి అయిపోయారు కానీ ఇప్పుడు కొద్దిగా రెక్కలు ఉన్నాయి, వాటితో చుట్టూ  తిరుగుతూ ఉన్నారు. కనుక చుట్టూ తిరగటం అంటే మాయ యొక్క ఏదొక రూపంతో  ఎదురుదెబ్బ తినటం. మాయతో ఎదురుదెబ్బ తింటున్నారా లేదా మాయను ఓడిస్తున్నారా? లేదా అప్పుడప్పుడు విజయం పొందుతూ, అప్పుడప్పుడు ఎదురుదెబ్బ తింటున్నారా?

దీపావళి అంటే మీ స్మృతిచిహ్నాన్నే జరుపుకుంటున్నారు. మీ స్మృతిచిహ్నామే కదా! లేదా ముఖ్య ఆత్మల స్మృతిచిహ్నం మరియు  మీరు కేవలం చూసేవారా? మీ అందరి స్మృతిచిహ్నం. అందువలనే ఈరోజుల్లో చాలా మంది అజ్ఞానంతో దీపాలకు బదులు చిన్నచిన్న బల్బులు వెలిగిస్తున్నారు. దీపాలు అయితే తక్కువ సంఖ్యలో వెలిగిస్తారు, కానీ మీ సంఖ్య చాలా ఎక్కువ కదా! కనుక అందరి స్మృతిచిహ్నంగా చిన్న చిన్న బల్బులు చాలా వెలిగిస్తున్నారు. అంటే మీ స్మృతిచిహ్నాన్ని జరుపుకుంటున్నారు. దీపాలను చూసినప్పుడు ఇది మా స్మృతిచిహ్నామే అని అనుకుంటున్నారా? స్మృతి వస్తుందా? సంగమయుగం యొక్క విశేషత ఇదే – చైతన్య దీపాలు తమ స్మృతిచిహ్నాలైన జడ దీపాలను చూస్తున్నారు. చైతన్యంగా మీరు ఉన్నారు మరియు జడమైన స్మృతిచిహ్నాన్ని చూస్తున్నారు. ఇలా ఏ రోజైతే దీపావళి జరుపుకుంటారో అదే వాస్తవిక తిథి. ఈ తిథి అయితే ప్రపంచంవారు నిర్ణయించారు కానీ మీ తిథి మీదే. అందువలన ఏ రోజైతే బ్రాహ్మణులైన మీరు ఇటువంటి దీపావళిని జరుపుకుంటారో అదే సత్యమైనతిథి. కనుక దేని కొరకు అయినా తిథిని నిర్ణయించేటప్పుడు ఎవరిని అడుగుతారు? బ్రాహ్మణులనే అడుగుతారు. ఈరోజు బాప్‌దాదా దేశ, విదేశాలలో  సదా వెలిగుతూ ఉండే దీపాలకు దీపావళి శుభాకాంక్షలు ఇస్తున్నారు, అభినందనలు చెప్తున్నారు. దీపావళి శుభాకాంక్షలు అంటే నిండుగా, సంపన్నంగా,  అయ్యే శుభాకాంక్షలు.

**ఇటువంటి సదా జాగృతిజ్యోతులుగా ఉండేవారికి, సదా స్వయం ప్రకాశ స్వరూపమై అనేకుల అంధకారాన్ని తొలగించే సత్యమైన దీపాలకు, సదా నాలుగు సబ్జక్టులను వెనువెంట జీవితంలోకి తీసుకువచ్చేవారికి, అన్ని సబ్జక్టులలో నెంబర్‌వన్ లక్ష్యాన్ని లక్షణాలోకి  తీసుకువచ్చేవారికి, ఈవిధమైన జ్ఞాని ఆత్మలకు, యోగి ఆత్మలకు, దివ్య గుణస్వరూప ఆత్మలకు, నిరంతర సేవాధారులకు, శ్రేష్ట విశ్వకళ్యాణకారి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter